RNI No: APTEL /25/A2860

సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 103 | పేజీలు : 4 | గురువారం 15 అక్టోబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



సీఈసీని రక్షించేందుకే ఇదంతా

ఏపీకి భారీ వర్ష సూచన

- నాలుగు రోజులు ఈ జిల్లాలో వానలు
- ద్రోణి ప్రభావంతో పాటు ఈశాన్య రుతుపవనాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న మూడు నుంచి నాలుగు రోజుల పాటు భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం
- కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ద్రోణి ప్రభావం ఎక్కువగా ఉండనుంది.

విశాఖ

ఏపీలో వర్షాలు మళ్లీ ఊపందుకోనున్నాయి. ద్రోణి ప్రభావంతో పాటు ఈశాన్య రుతుపవనాల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రానున్న మూడు నుంచి నాలుగు రోజుల పాటు భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. - మిగతా3లో

పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యం

- భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..
- కీలక ప్రకటన చేసిన పీయూష్ గోయల్
- ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి
- చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్





విచ్ఛిన్నకర శక్తులతో జగన్ చేతులు కలిపారు

- భాజపా ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్
- 'నాడు ఆలయాల ఆస్తుల ఆక్రమణ, మత మార్పిడులను జగన్ ప్రోత్సహించారు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు
- నేడు రాజకీయ లబ్ధి కోసం దేశ విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలిపారు

సరస్ మేళా..

ప్రతి ఇంటి నుంచి మహిళా పారిశ్రామికవేత్త రావాలి

విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి, సీఎం

- మహిళాశక్తికి రాష్ట్రపతి ముర్ము స్ఫూర్తిదాయకమన్న చంద్రబాబు
- గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ గుర్తింపు తేవడమే మేళా ఉద్దేశం
- డ్వాక్రా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యమని వెల్లడి
- త్వరలో డ్వాక్రా సంఘాల టర్నోవర్ రూ.10 లక్షల కోట్లు కావాలన్న సీఎం



విజయవాడ

విజయవాడలోని పున్నమి ఘాట్‌లో 'జాతీయ సరస్ మేళా' వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసి ఈ మేళాను లాంఛనంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా గ్రామీణ మహిళల నైపుణ్యానికి, వారి ఉత్పత్తులకు వేదికగా నిలిచే ఈ కార్యక్రమానికి కనకదుర్గమ్మ సన్నిధి, కృష్ణమ్మ తీరం వేదిక కావడం విశేషం. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేళ విజయవాడలో ఈ మేళా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీ తర్వాత తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టాలను ఎదుర్కొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము జీవితం మహిళలందరికీ ఆదర్శమని కొనియాడారు. మహిళలు సంకల్పిస్తే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని ముర్ము నిరూపించారని ప్రశంసించారు. మహిళా శక్తిని చాటేందుకే విజయవాడలో ఈ మేళాను ఏర్పాటు చేశామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన - మిగతా3లో

అబ్దుల్ కలాంకు ఘన నివాళి: స్ఫూర్తి శిఖరమన్న చంద్రబాబు, ఆదర్శమన్న పవన్ కల్యాణ్

- మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నివాళులు
- దేశ అణు, సాంకేతిక రంగాలకు కలాం దిశానిర్దేశం చేశారన్న చంద్రబాబు
- కలాం ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పిలుపు



ఉన్నతాధికారులపైనా చర్యలు తప్పవు

- సీఎం రేవంత్ ఆదేశాల అమలు.. విద్యుత్ శాఖలో ఉన్నతాధికారి సస్పెన్షన్
- యాదాద్రి థర్మల్ ప్లాంట్ చీఫ్ ఇంజినీర్ బి.సురేశ్ సస్పెన్షన్
- విధుల్లో నిర్లక్ష్యమే చర్యలకు కారణమని టీజీ జెన్‌కో ఉత్తర్వులు
- విద్యుదుత్పత్తి పెంపు పనుల్లో పర్యవేక్షణ లోపాలున్నట్లు ఆరోపణ
- విద్యుత్ కోతలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి



హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ కోతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ప్రభుత్వం చర్యలకు దిగింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపీఎస్) స్టేజ్-1 చీఫ్ ఇంజినీర్ బి. సురేశ్‌ను సస్పెండ్ చేసింది. టీజీ జెన్‌కో సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుదుత్పత్తి పెంపునకు ప్రాధాన్య పనుల ప్రణాళిక, పర్యవేక్షణ, అమలులో ఆయన తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగనుంది. బుధవారం సాయంత్రం ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో విద్యుత్ కోతలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నైనీ, మహానది బొగ్గు బ్లాకుల నుంచి బొగ్గు సరఫరా ఉన్నప్పటికీ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో పూర్తి సామర్థ్యంతో విద్యుదుత్పత్తి ఎందుకు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. - మిగతా3లో



కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం

- రేవంత్‌పై హరీశ్ రావు ఫైర్!
- బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ
- నిషేధిత భూముల వ్యవహారాన్నీ ప్రస్తావించిన హరీశ్ రావు
- ప్రజలు, అధికారులు సీఎం పదవికి ముప్పుగా మారొచ్చని హెచ్చరిక

సింగరేణిని ప్రైవేటీకరించబోం

- సింగరేణి ప్రైవేటీకరణపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన..
- ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి
- గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు
- సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ
- ఆధారాలు లేని విమర్శలను పట్టించుకోవద్దని కార్మికులకు సూచన



హైదరాబాద్

సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ - మిగతా3లో

గురువారం 15 అక్టోబర్ 2026

సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

హ్యాండ్ బుక్కే ఎలక్షన్‌కి మార్గదర్శకం..!!

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు హ్యాండ్ బుక్ లో మార్గదర్శకాల పాటించాలి.

నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ జరిగేలా ఆర్ఓ, ఎఆర్వోలు క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలిలి

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్.



అనంతపురం, అక్టోబర్ 15 : సినిమా వార్త సాయంత్రం.

నిన్న అక్టోబర్ 14న మున్సిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలపై షెడ్యూల్ విడుదల అయిందని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినదని, ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు ప్రశాంత వాతావరణంలో నిష్పక్ష పాతంగా చేపట్టాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ పేర్కొన్నారు.గురువారం నగరంలోని జిల్లా పరిషత్ డిపిఆర్సి సమావేశ మందిరంలో జిల్లా పరిషత్, మండల ప్రాదేశిక ఎన్నికలకు సంబంధించి ఆర్ఓ, ఎఆర్ఓలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండవ సాధారణ ఎన్నికలు ఎంపిటిసి, జడ్పీటీసీ – 2026కి సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు మాత్రమే ఎన్నికల ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుందని, సొంతంగా నిర్ణయాలు, ఊహలకు తావు ఇవ్వరాదని ఆర్ఓ, ఎఆర్ఓలను ఉద్దేశించి అన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల నిబంధనలు, - మిగతా3లో

ఉద్యోగులు, సీనియర్.....

సిటిజన్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..!!

.....ఏపీ ప్రిన్సిపాల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ.

.....సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత

....అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్.

.....పెన్షన్ అదాలత్‌కు విశేష స్పందన

.....రెండో రోజు 75 పెన్షన్, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ.

.....160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం.





అనంతపురం, అక్టోబర్ 15: సీమ వార్త సాయంత్రం.

ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎ.పి. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్), ఆంధ్రప్రదేశ్ శ్రీమతి శాంతి ప్రియ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రెండవ రోజు గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెన్షనర్లు, ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్ హాజరయ్యారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ, సీనియర్ సిటిజన్లను గౌరవించడం మనందరి బాధ్యత అని తెలిపారు. పెద్దలను గౌరవించే సమాజం గొప్ప సమాజంగా నిలుస్తోందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బంది తమ సేవా కాలంలో ప్రభుత్వానికి అందించిన సేవలు ఎంతో కీలకమైనవని పేర్కొన్నారు. జిల్లాలోని పెన్షనర్ల సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప చొరవ అని ప్రశంసించారు. గత 70 సంవత్సరాల కాలంలో ఈ తరహా కార్యక్రమం తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. పెన్షనర్లు, ఉద్యోగుల సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు.

- మిగతా3లో

టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలి..!!

.....ప్యాకేజ్డ్ తాగునీటి నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలి!

.....ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక నీటి, ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేయాలి

.....రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి. సురేష్ కుమార్ డిమాండ్



పుట్టపర్తి, అక్టోబర్ 16 సీమ వార్త సాయంత్రం.

ప్రజల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ (ప్యాకెట్లు, బాటిళ్లలో విక్రయించే తాగునీరు) నాణ్యతపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (క్యాప్కో) చైర్మన్ జి. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. నాణ్యతలేని, కలుషితమైన తాగునీరు ప్రజలకు విక్రయించకుండా ఆహార భద్రత శాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించే తయారీ యూనిట్లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఆహార భద్రత మరియు ఔషధ పరిపాలన కమిషనర్ కార్యాలయం 2026 అక్టోబర్ - మిగతా3లో

పోటీ చేసిన ప్రతి చోటా జండా ఎగరాలి..!!

స్థానిక సమరానికి కూటమి సై.. ప్రతీ పంచాయతీలోనూ జెండా ఎగరాల్సిందే.

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

6 లైన్‌ల విస్తరణతో ... ఆడుతూ పాడుతూ హైవే ప్రయాణం..!!

జాతీయ రహదారి-44 విస్తరణతో ప్రయాణం మరింత సులభతరం

జిల్లాలో 77 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అభివృద్ధి

స్థానిక ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా ఇరువైపులా సర్వీస్ రోడ్లు

ప్రస్తుతం డీపీఆర్ దశలో ప్రాజెక్టు

జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, అక్టోబర్ 15: సీమ వార్త సాయంత్రం.

జాతీయ రహదారి-44 (చీన-44) విస్తరణలో భాగంగా జిల్లాలో 77 కిలోమీటర్ల మేర ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కర్నూలు నుంచి కోడుకొండ వరకు మొత్తం 243 - మిగతా3లో

6 లైన్ల విస్తరణతో ... ఆడుతూ పాడుతూ హైవే ప్రయాణం..!!

-మొదటిపేజీ తరువాయి

కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో హైవేను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు.

ఆరు లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ హైవే

బెంగళూరు--హైదరాబాద్ మధ్య ప్రయాణాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు రహదారి భద్రతను మెరుగుపరిచే లక్ష్యంతో జాతీయ రహదారి-44ను ఆరు లేన్లుగా అభివృద్ధి చేయనున్నారు. యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కావడంతో వాహనాల ప్రవేశం, నిష్క్రమణకు నిర్దిష్ట పాయింట్లు మాత్రమే ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

స్థానిక ప్రయాణాలకు ఇబ్బందులు లేకుండా సర్వీస్ రోడ్లు హైవే నిర్మాణంతో స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా పరిధిలోని 77 కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దీనివల్ల స్థానిక రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రధాన హైవేపై వాహనాల రాకపోకలు మరింత క్రమబద్ధంగా సాగుతాయని పేర్కొన్నారు.

వారధులు, అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణం

ప్రాజెక్టులో భాగంగా రహదారి వెంబడి వివిధ నిర్మాణాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా ఒక మేజర్ బ్రిడ్జి, 23 మైనర్ బ్రిడ్జిలు, 22 వెహికల్ అండర్‌పాస్‌లు, 11 లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఆరు ఫ్లైఓవర్లు, రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు (=ూదీం) నిర్మించనున్నట్లు తెలిపారు.

యుటిలిటీలు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు

హైవే వెంబడి విద్యుత్ లైన్లు, నీటి పైప్‌లైన్లు, కేబుల్ కనెక్షన్లు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను



ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వర్షపు నీరు రహదారిపై నిల్వ ఉండకుండా ప్రధాన హైవే, సర్వీస్ రోడ్ల వెంబడి సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థను కూడా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

కొత్తగా భూసేకరణ అవసరం లేదు

జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన 60 మీటర్ల వెడల్పు భూమిని 2006--2007 కాలంలోనే సేకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు కోసం కొత్తగా అదనపు భూమిని సేకరించాల్సిన అవసరం లేదని తెలిపారు. రహదారి పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఆక్రమణలు గుర్తిస్తే, చట్టప్రకారం తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

డీపీఆర్ పూర్తయ్యాక టెండర్లు

ప్రస్తుతం జాతీయ రహదారి-44 విస్తరణ ప్రాజెక్టు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక (ణూ=) తయారీ దశలో ఉందని కలెక్టర్ తెలిపారు. డీపీఆర్ ప్రక్రియ పూర్తవడానికి సుమారు ఏడాది నుంచి ఏడాదిన్నర సమయం పట్టవచ్చని వివరించారు. అనంతరం టెండర్ల ప్రక్రియ చేపట్టి, నిబంధనల ప్రకారం పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలో రహదారి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రయాణ సమయం తగ్గడం, రోడ్డు భద్రత పెరగడం, స్థానిక రవాణా సౌకర్యాలు అభివృద్ధి చెందడం వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.

టెస్టింగ్ ల్యాబ్ లు ఏర్పాటు చేయాలి..!!

-మొదటిపేజీ తరువాయి

13న జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ప్యాకేజ్డ్ మినరల్ వాటర్ తయారీ యూనిట్లలో నాణ్యతా లోపాలు వెలుగులోకి వచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్న వివరాల ప్రకారం, గత ఏడాది కాలంలో ఉత్తరప్రదేశ్‌లో 811 తయారీ యూనిట్లపై తనిఖీలు నిర్వహించగా, సేకరించిన 660 నీటి నమూనాల్లో 176 నమూనాలు సూక్ష్మజీవ సంబంధిత పరీక్షల్లో ఆరోగ్యానికి హానికరమైనవిగా గుర్తించబడ్డాయి. మరో 337 నమూనాలు నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని పేర్కొన్నారు. కొన్ని నమూనాల్లో ఈ-కోలై కోలిఫామ్ బ్యాక్టీరియా వంటి సూక్ష్మజీవులు గుర్తించినట్లు వెల్లడించారు.ఈ వివరాలు ప్యాకేజ్డ్ తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఎంత అవసరమో స్పష్టం చేస్తున్నాయని సురేష్ కుమార్ పేర్కొన్నారు. కలుషిత నీటిని వినియోగించడం వల్ల నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తక్కువ ధరకు లభించే బాటిల్ వాటర్‌ను నమ్మకంతో కొనుగోలు చేస్తున్నందున వాటి నాణ్యతకు హామీ కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.

భి ఐ ఎస్ ధ్రువీకరణ,నిబంధనల అమలుపై స్పష్టత అవసరంఉత్తరప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో కొత్త ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారీ యూనిట్లకు భి ఐ ఎస్ ధ్రువీకరణకు సంబంధించిన నిబంధనలను అమలు చేయాలని, ఇప్పటికే పనిచేస్తున్న యూనిట్లు 2027 మార్చి 31లోపు నిర్దేశిత ధ్రువీకరణ పొందాలని పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ, సరఫరా, విక్రయాలకు వర్తించే ప్రస్తుత నిబంధనలను సంబంధిత శాఖలు స్పష్టం చేయాలని క్యాప్కో కోరుతోంది. అన్ని తయారీ యూనిట్లు వర్తించే నాణ్యతా ప్రమాణాలు, లైసెన్సింగ్ నిబంధనలు, పారిశుద్ధ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేస్తోంది.

క్యాప్కో ప్రధాన డిమాండ్లు

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారీ యూనిట్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి.తయారీ కేంద్రాల్లో నీటి శుద్ధి పరికరాలు, ఫిల్టర్లు, యువి ట్రీట్‌మెంట్, ఓజోనేషన్ సదుపాయాలు, నీటి నిల్వ విధానాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించాలి.ప్యాకేజ్డ్ తాగునీటి నమూనాలను క్రమం తప్పకుండా సేకరించి, గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహించాలి.నాణ్యతా ప్రమాణాలను ఉల్లంఘించే యూనిట్లపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి.ప్యాకేజ్డ్ తాగునీటి లేబులింగ్, తయారీ వివరాలు, నాణ్యతా ప్రమాణాలు, వర్తించే ధ్రువీకరణలపై వినియోగదారులకు అవగాహన కల్పించాలి.ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలను ఏర్పాటు చేయాలి.తాగునీటితో పాటు పాలు, వంట నూనెలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించే సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలి. జిల్లా ఆహార భద్రత అధికారులతో పాటు వినియోగదారుల సంఘాలను భాగస్వాములుగా చేసుకుని నిరంతర పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలి.

కల్తీ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యం

ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రజారోగ్య పరిరక్షణలో అత్యంత ముఖ్యమైన బాధ్యత అని జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. నీటి నాణ్యత విషయంలో నిర్లక్ష్యం కారణంగా ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడకముందే ప్రభుత్వం, సంబంధిత శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

వినియోగదారులకు విక్రయించే ప్రతి బాటిల్ తాగునీరు వర్తించే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే విధానాలకు తావుండకూడదు. ప్యాకేజ్డ్ తాగునీటి తయారీ నుంచి విక్రయం వరకు సమర్థవంతమైన తనిఖీలు నిర్వహించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఆధునిక ఆహార పరీక్షా ప్రయోగశాలలు ఏర్పాటు చేసి, కల్తీ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో ప్రభుత్వం మరింత చొరవ చూపాలి" అని క్యాప్కో చైర్మన్ జి. సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

ప్రతిభకు ప్రోత్సాహం అవసరం ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్





పావగడ:అక్టోబర్ 15 సీమ వార్త సాయంత్రం. పావగడ:: బాగా చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత విద్యను అభ్యసించి మంచి జీవితాన్ని నిర్మించుకోవడం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ తెలిపారు. పట్టణంలోని ఆంజనేయ శెట్టి కల్యాణ మండపంలో కనికా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం, వాసవి మహిళా మండలి, వాసవి వనితా మండలి మరియు వాసవి యువజన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కారం మరియు విద్యార్థి వేతనం పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేద విద్యార్థులకు చేసే చిన్న సహాయం కూడా వారి జీవితాన్ని తీర్చిదిద్దడానికి ఉపయోగపడుతుంది. సహాయం పొంది పేద పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలి. విద్య, ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని పెంచాలని తెలిపారు. తాలూకాలో ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండాలి. ఆర్యవైశ్య వర్గానికి నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను. రాజకీయంగా ముందుకు రావడానికి పురసభలో రెండు సభ్య పదవులు మరియు ఒక నామినేటెడ్ పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని కనికా పరమేశ్వరి ఆలయ విషయంలో కొందరు ఆర్యవైశ్యులు బయటి వ్యక్తులతో కలిసి సమాచార హక్కును దుర్వినియోగం చేసి వర్గానికి ఇబ్బంది కలిగిస్తున్నారు. అలాంటి వారిని త్వరలోనే తాలూకా నుంచి బయటకు పంపిస్తామని, ఆలయ భూమి పూజ మరియు ప్రారంభోత్సవాన్ని తానే చేస్తానని తెలిపారు.

తాను ఎమ్మెల్యేగా ఉన్నంత వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సురేష్ బాబు కొనసాగుతారని అన్నారు.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యకుడు సుదేశ్ బాబు మాట్లాడుతూ, పిల్లల్లోని జ్ఞానాన్ని వెలికితీయడానికి విద్య అవసరం. ఇలాంటి వేదికలు పిల్లలను ప్రోత్సహిస్తే విద్యలో రాణించడం సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు పిల్లల ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.

ఈ సందర్భంగా పదవ తరగతి మరియు ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. 49 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, 63 మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్. ఎస్. కే సంఘం అధ్యక్షుడు జి.అనిల్ కుమార్, శ్రీవారు సౌహార్ద బ్యాంక్ అధ్యక్షుడు అశోక్ కుమార్, వై.ఎన్.హోసకోటె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎన్.జి.రాము, లింగదహళ్లి అధ్యక్షుడు వీరభద్ర శెట్టి, మంగళవాడ అధ్యక్షుడు సతీష్ బాబు, కన్నమేడి అధ్యక్షుడు కె.ఎస్.అనిల్ కుమార్, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు, సీనియర్.....
సిటిజన్ల సంక్షేమమే ప్రధాన లక్ష్యం..!!

-మొదటిపేజీ తరువాయి

అంతకుముందు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ మాట్లాడుతూ, పెన్షనర్లు, జీపీఎఫ్ చందాదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించడమే లక్ష్యంగా ఈ అదాలత్‌ను నిర్వహించినట్లు తెలిపారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో 75 పెన్షన్ అథరైజేషన్లు, 111 జీపీఎఫ్ అథరైజేషన్లు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా పెన్షన్, జీపీఎఫ్, సీఎఫ్ఎంఎస్‌కు సంబంధించిన 160 ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం అందించినట్లు తెలిపారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమకు రావాల్సిన ప్రయోజనాలను పొందేలా చూడటంతో పాటు, ప్రస్తుతం సేవలో ఉన్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియతోపాటు, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ కుశల్ కార్తిక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఆశ్రిత నౌపాడ, కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పెన్షనర్లు, ఉద్యోగులకు అందించిన సేవలను ప్రశంసిస్తూ ప్రభుత్వ కళాశాలల రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ అనంతపురం పెన్షనర్స్ అసోసియేషన్, ూూూూ ప్రతినిధులు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి శాంతి ప్రియకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా, అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ రెసిడ్యువల్ బ్యాలెన్స్‌లకు సంబంధించి ఏజీ కార్యాలయం స్వయంగా చొరవ తీసుకుని, సంబంధిత వివరాలను పరిశీలించి, అర్హులైన చందాదారులకు అథరైజేషన్లు జారీ చేయడం అసాధారణమైన విషయమని వారు ప్రశంసించారు. ఉద్యోగులు స్వయంగా అభ్యర్థనలు సమర్పించకపోయినా, ఇలాంటి పెండింగ్ సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఏజీ కార్యాలయం ముందుకు రావడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పెన్షనర్లు, ఉద్యోగుల సంక్షేమం పట్ల ఏజీ కార్యాలయం చూపిన ఈ చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పెన్షనర్లు, ఉద్యోగులు ఏజీ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా క్షేత్రస్థాయిలోనే సమస్యలను పరిష్కరించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం విశేష విజయాన్ని సాధించింది. పెన్షన్, జీపీఎఫ్ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవలందించడం, పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి లక్ష్యాలకు ఈ అదాలత్ ఒక ముఖ్యమైనముందడుగుగా నిలిచింది.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ట్రెజరీ డి.డి. రమణయ్య, సత్యసాయి జిల్లా డిడి నాగరాజరావు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టీ.విజయకుమార్, సీనియర్ ఏవోలు వెంకా సురేష్, రమేష్, ఉమ్మడి జిల్లాల ఉద్యోగులు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బుక్కే ఎలక్షన్‌కి మార్గదర్శకం..!!



-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసే మార్గదర్శకాలు, రూల్‌బుక్‌ను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. ఎన్నికలు చట్టబద్ధమైన ప్రక్రియ కాబట్టి అధికారులు తమ వ్యక్తిగత అభిప్రాయాలు, సాధారణ అవగాహన లేదా గత ఎన్నికల అనుభవాల ఆధారంగా కొత్త విధానాలు అమలు చేయకూడదని స్పష్టం చేశారు. ప్రతి అంశాన్ని సంబంధిత రూల్‌బుక్, సర్కులర్లు, అధికారిక మార్గదర్శకాల ప్రకారం మాత్రమే నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధుల్లో భాగంగా అధికారులు ముందుగా రూల్‌బుక్‌ను పూర్తిగా చదివి, సందేహాలు వచ్చినప్పుడు అందులోని సూచనలు పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రతి రిటర్నింగ్ అధికారి తన పరిధిలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని, తుది బాధ్యత కూడా సంబంధిత అధికారిదేనని పేర్కొన్నారు. మున్సిపల్, మండల పరిషత్, జిల్లా పరిషత్, గ్రామపంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో నిర్వహించనున్నందున అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఒకే అధికారికి ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ బాధ్యతలు కేటాయించబడితే, ఒకే రోజున రెండు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా వెంటనే సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అవసరమైతే ప్రత్యామ్నాయ ఉత్తర్వులు జారీ చేసి విధుల పునర్విభజన చేస్తామని వెల్లడించారు. ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు అందరూ పని చేయాలని, చాలా మంది ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉంటారని సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలపై అందిస్తున్న శిక్షణను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.జిల్లా పరిషత్ సిఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని కోరారు.అనంతరం రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా నియమింపబడిన అధికారులు పాల్గొన్నారు.

పోటీ చేసిన ప్రతి చోటా జండా ఎగరాలి..!!



మడకశిర అక్టోబర్ 15 సీమ వార్త సాయంత్రం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించడమే లక్ష్యంగా మడకశిర ఎమ్మెల్యే కార్యాలయంలో ఐదు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలతో కీలక సన్నాహక సమావేశం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పరిశీలకులు (అబ్జర్వర్) యనమల సుధాకర్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, జిల్లా లీగల్ సెల్ సెక్రెటరీ రాధాకృష్ణప్ప ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి పాల్గొన్నారు. అలాగే అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, క్లస్టర్, కో-క్లస్టర్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కూటమి కుటుంబ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు. లక్ష్యం – కూటమి జెండా: రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలోనూ కూటమి పార్టీ జెండా ఎగరవేయడమే ధ్యేయంగా అందరూ ఐక్యంగా పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. కార్యకర్తలకు భరోసా: పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని భరోసా కల్పించారు. సమర్థులైన అభ్యర్థులు : క్షేత్రస్థాయిలో పట్టున్న సమర్థులైన అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలపాలని నాయకులకు స్పష్టమైన సూచనలు చేశారు.

సీమ వార్త సాయంకాలం

గురువారం 15
అక్టోబర్ 2026

స్పందించారు... తూతూ మంత్రం చేశారు.





....పంచాయతీ అధికారులు నామ మాత్రంగా స్పందించారు.

....మురికి కాలువలలో

బ్లీచింగ్ పౌడర్ చెల్లడంతోనే సరిపెట్టుకున్నారు.

చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 15 (సీమ వార్త): కొన్ని సంవత్సరాల కాలం నుండి మురికీ కాలువను శుభ్రం చేయక పోవడంతో అస్తవ్యస్తమైన డ్రైనేజీ, దుర్గంధం వెదజల్లుతున్న మురికి కాలువ విషయమై బుదవారం సీమ వార్త దినపత్రికలో పరిశుభ్రమునకు నోచుకోని ప్యాధిండి అన్న శీర్షికన వార్త కథనం వెలువడింది. ఇందుకు గాను గ్రామ పంచాయితీ కార్యదర్శి లక్ష్మీరెడ్డి, అలాగే ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు అందరూ కలిసి చెన్నేకొత్తపల్లి మండలంలోని ప్యాధిండి గ్రామ పంచాయితీ కేంద్రంలోని ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు నివసిస్తున్న ఏరియాలోకి వెళ్లి.కొన్ని సంవత్సరాల నుండి మురికి కాలువను శుభ్రం చేయక పోవడంతో అలాగే మురికి కాలువలో నీళ్ళు ముందుకు ప్రవహించడానికి కొన్ని కుటుంబాల వారు తమ గృహాల ముందు వున్న మురికి కాలువలలో మట్టితో చెత్త, చెదరంతో అడ్డు వేసికొనియున్నారు.దీంతో మురికి కాలువలో నీళ్ళు ప్రవహించక ఒకే చోట నిల్వవున్న వైనం నెలకొనివుంది. దీంతో డ్రైనేజీ వ్యవస్థ అధ్వాన్నంగా వుండడంతో దుర్గంధం



వేద జల్లుతున్నది. ఈ విషయమై లేపాక్షి దిన పత్రికలో వార్త కథనం వెలువడడంతో గురువారం ప్యాధిండి గ్రామ పంచాయితీ అధికారులు,ఆశా కార్యకర్తలు, నామ మాత్రంగా స్పందించి కేవలం మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ ను చెల్లించి.మురికి కాలువలు శుభ్రం చేయించినట్లుగా మొబైల్ లోని జి.పి. ఎస్ క్యామెర యాప్ ద్వారా రాలో ఫోటోలు తీయించుకొని వాటిని సంబంధిత పైన వున్న ఉన్నతాధికారులు కు పంపించి శుభ్రం చేయించినట్లుగా తెలియ చేసారు. కానీ వాస్తవానికి మురికి కాలువ నుండి మురికి నీళ్ళు ముందుకు ప్రవహించ కుండా చుట్టుప్రక్కల గల గృహాల వాసులు మురుగు నీరు ముందుకు వెళ్లకుండా చెత్త చెదారం అంతా అడ్డు వేశారు.అందువలన మురుగు కాలువ నీళ్ళు ముందుకు ప్రవహించకుండ అడ్డం వున్న కారణంగా మురికి కాలువ నిండిపోయి, సిమెంట్ కాంక్రీట్ రోడ్డు మీద నిల్వ వున్నాయి. దీంతో డ్రైనేజీ వ్యవస్థ దుర్గంధం వేద జళు ృతున్నది.అధికారులు నామ మాత్రంగా స్పందించి బ్లీచింగ్ పౌడర్ ను మాత్రమే మురికి కాలువలలో వేసినంత మాత్రాన అద్వాన్నంగా వున్న డ్రెయినేజీ వ్యవస్థ సమస్య శాశ్వత పరిష్కారం అయినట్లు కాదని ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు చర్చించి కుంటున్నారు. మురికి నీళ్ళు, కాలువలలో ప్రవహించకుండ అడ్డు వేసిన వారి పై పంచాయితీ అధికారులు నోటీస్ లు ఇచ్చి,అప్పటికి వారిలో మార్పు రాకపోతే వారి పై గ్రామ పంచాయితీ అధికారులు, ఈ విషయమై సంబంధిత పై అధికారుల దృష్టికి తీసికెళ్ళి, పోలీసుల సహకారంతో మురికి కాలువలలో మురికి నీళ్ళు ముందుకు వెళ్ళకుండ అడ్డం వేసియున్న వారిపై చర్యలు తీసుకోవడంతో పాటుగా సిమెంట్ కాంక్రీట్ రోడ్డును వేసి ముందు వైపు వున్న చెరువులోకి మురికి కాలువల నీళ్ళు వెళ్లేలా అధికారులు చర్యలు చేపట్టాలి. కొందరి స్వార్థం వల్ల ఏరియాలలో నివసిస్తున్న ప్రజలలో ఏ ఒక్కరికీ కూడా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, విష జ్వరాల బారుణ పడకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎస్సీ సామాజిక వర్గ ప్రజలు కోరుతున్నారు.

104 ఆరోగ్య రత్నం ద్వారా ఉచిత వైద్య సేవలు



సోమందేపల్లి అక్టోబర్ 15 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని రంగేపల్లి గ్రామంలో గురువారం 104 ఆరోగ్య రత్నం ఆధ్వర్యంలో వైద్య సేవలు నిర్వహించారు 104 ఆరోగ్య రత్నం కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ 42 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు 104 సిబ్బంది బాబా రహమద్ తెలిపారు. ప్రైవేట్ ల్యాబ్‌లలో ఇదే పరీక్షలు బయట చేయించు కోవాలంటే సుమారు రూ.2,000 నుంచి రూ.3,000 వరకు ఖర్చవుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు ప్రజలకు సర్వతోముఖంగా ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని 104 సిబ్బంది కోరారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అలంకరణలో వాసవి మాత



సోమందేపల్లి అక్టోబర్ 15 సీమ వార్త సాయంకాలం మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం ఆలయంలో ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో కొలిచారు. తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అమ్మవారు నరసింహ స్వామి రూపంలో భక్తులు విశేషంగా ఆకట్టుకుంది. ఆలయానికి ఉదయం నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉప్పర కులానికి 5% ఇవ్వాల్సిందే.

....పురం మున్సిపల్ ఎన్నికలలో ఉప్పర సంఘానికి 5% సీట్ల ఇవ్వాల్సిందే.

సంఘం నాయకులు డిమాండ్ చేస్తూ చంద్రబాబు, బాలకృష్ణలకు విజ్ఞప్తి.



హిందూపురం అక్టోబర్ 15 సీమ వార్త సాయంత్రం. హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో ఉప్పర సంఘానికి 5 శాతం సీట్లు కేటాయించాలను పల సేవా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హిందూపురం ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలో ఉప్పర సామాజిక వర్గం తమ రాజకీయ ప్రాతినిధ్యం కోసం కోరుతున్నామన్నారు. ఉప్పర సంఘ నాయకులు సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు..! రాష్ట్రవ్యాప్తంగా తమ సామాజిక వర్గం దాదాపు 10 శాతం వరకు ఉందని పేర్కొన్నారు . ఉప్పర కుల జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు..!ముఖ్యంగా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో తమ సంఘానికి 5 శాతం సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ లు తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని న్యాయం చేయాలని కోరారు..!రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పిస్తూ నిర్ణయాత్మక స్థానాల్లో ప్రాతినిధ్యం దక్కాలన్నారు . తమ సామాజిక వర్గానికి సముచిత గుర్తింపు న్యాయం లభించాలని చెప్పారు.. ఉప్పర సంఘం నాయకుల ప్రధాన డిమాండ్ ను ఉప్పర సంఘం విజ్ఞప్తిపై అధిష్ఠానం ఎలాంటి సముచిత నిర్ణయం తీసుకుంటుదని ఆశిస్తున్నామన్నారు. హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో ఆ సంఘానికి ప్రాతినిధ్యం కల్పిస్తుంద లేదా అన్నది వేచి చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రఉప్పర సంఘం జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, పవన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాల గోవిందు నాయకులు వెంకట్ ఆదినారాయణ మోహన్ కృష్ణ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై మహిళలకు అవగాహన

....బ్యాంకు ఖాతాలను ఇతరులకు అప్పగించవద్దు -- ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నీరజ

...మనీ మ్యూల్ అంటే మరొకరి తరపున చట్ట విరుద్ధంగా డబ్బుని ట్రాన్స్ఫర్ చేసే లేదా తరలించే వ్యక్తి

కదిరి, అక్టోబర్ 15: సీమ వార్త సాయంత్రం. మహిళా సంఘ సభ్యులు ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ నీరజ సూచించారు. గురువారం కదిరి , గజ్జలరెడ్డిపల్లిలో మహిళా సంఘ సభ్యులకు మనీ మ్యూల్ పై ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ, ఇతరుల తరపున చట్టవిరుద్ధంగా డబ్బును బదిలీ చేయడానికి తమ బ్యాంకు ఖాతాలను ఉపయోగించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని సూచించారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే ఆశతో తెలియని వ్యక్తుల మాటలు నమ్మి తమ బ్యాంకు ఖాతాల్లో ఇతరుల డబ్బును జమ చేసుకోవడం లేదా వేరే ఖాతాలకు బదిలీ చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
మహిళలు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లను ఇతరులతో పంచుకోకూడదని తెలిపారు. తెలియని వ్యక్తులు డబ్బు బదిలీ చేయమని కోరినా, కమీషన్ ఇస్తామని ఆశ చూపినా అంగీకరించవద్దని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు జరిగినప్పుడు వెంటనే సంబంధిత బ్యాంకును సంప్రదించాలని, సైబర్ ఆర్థిక మోసానికి గురైతే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు



ఫిర్యాదు చేయాలని వివరించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ పి రెడ్డి ప్రసన్న , ఓబి లీడర్లు మాట్లాడుతూ, మహిళా సంఘ సభ్యులు ఆర్థిక విషయాలపై అవగాహన పెంపొందించుకోవాలని, తమ బ్యాంకు ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల మాయమాటలకు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.
"మీ బ్యాంకు ఖాతా మీ బాధ్యత.. ఇతరులకు మీ ఖాతాను ఉపయోగించేందుకు అవకాశం ఇవ్వకండి.. ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి" అనే సందేశంతో మహిళా సంఘ సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు.

ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ఐక్యత కోసమే

.....ఐపీఎల్ తరహాలో కలర్ టీషర్ట్స్ ప్రారంభోత్సవం

.....శ్రీ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ఎంప్లాయిస్ క్రికెట్ లీగ్ ప్రారంభం

.....టోర్నమెంట్లో మొత్తం 30 ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు

....మచ్చా రామలింగారెడ్డి....అధ్యక్షులు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్





అనంతపురం అక్టోబర్ 15 సీమ వార్త సాయంత్రం. అనంతపురం నగరంలోని జిల్లా వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం నందు ఈరోజు గురువారం ఐపీఎల్ తరహాలో జరగనున్న ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ కలర్ టీ షర్ట్ లు ప్రారంభోత్సవం జరిగింది కలర్ టీ షర్టులను రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి లాంచనంగా కలర్ టీషర్టులను ప్రారంభించి ఉద్యోగస్తుల క్రికెట్ టీం కెప్టెన్లకు అందజేశారు టీ షర్టు ప్రారంభోత్సవం అనంతరం మచ్చా రామలింగారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్థాపించి జిల్లా ప్రజలకు విద్య, వైద్య క్రీడారంగంలో విశేష సేవలు అందించిన శ్రీ విన్సెంట్ ఫెర్రర్ జ్ఞాపకార్థం అనంతపురం నగరంలోని ఆర్డిటి క్రీడా మైదానం నందు ఏపీ వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ అనంతపురం నగరంలోని ఆర్డిటి మైదానం నందు అక్టోబర్ 17న ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్నన్స్ క్రికెట్ అసోసియేషన్ వివరించారు. ఈ ఏడాది నిర్వహించడం ద్వారా జిల్లాలో 25వ సంవత్సరం సిల్వర్ జూబ్లీ టోర్నమెంట్ గా ఉద్యోగస్తులు పోటీలు నిర్వహించడం జరుగుతున్నదని విన్సెంట్ ఫెర్రర్ పేరు మీద 25 సంవత్సరాలుగా ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతున్నదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు టీ షర్టు ప్రారంభోత్సవం అనంతరం మీడియాతో మాట్లాడిన మచ్చ రామలింగారెడ్డి టోర్నమెంట్ కు సంబంధించిన పలు అంశాలను వివరించారు ఈ కార్యక్రమంలో
మచ్చా రామలింగారెడ్డితో ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు సభ్యుల వెంకట్, రఘు, ఎంప్లాయిస్ క్రికెట్ జట్టు కెప్టెన్లు జయరామ్ రెడ్డి, వర్ల శంకర్, మారుతి, సతీష్, రవి, సుబ్బు తదితరులు పాల్గొన్నారు ఐపీఎల్ తరహాలో ఉద్యోగస్తులకు ఎంప్లాయిస్ ప్రీమియర్ లీగ్ అనంతపురం పేరుతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని, మచ్చ రామలింగారెడ్డి తెలిపారు.ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 డిపార్ట్మెంట్లు ఉద్యోగస్తులు క్రికెట్ పట్ల ఆసక్తితో ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నారని కేవలం సెలవు దినాల్లో మాత్రమే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనడం అభినందనీయమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు మొదటి మ్యాచ్ ఈనెల 17వ తారీఖున ప్రారంభిస్తామని 18వ తారీఖున కూడా పోటీలు ఆర్డిటి స్టేడియం నందు జరుగుతాయని మచ్చ రామలింగారెడ్డి వివరించారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో ఉన్న టోర్నమెంట్ లో . పాల్గొనే ఉద్యోగస్తులకు కలర్ టీ షర్ట్ లు అందజేయడం జరిగింది అని,మచ్చ రామలింగారెడ్డి తెలిపారు

ఎట్టకేలకు బీసీలకు దక్కిన తాడిపత్రి పీఠం

- హర్షం వ్యక్తం చేసిన వీ.ఆర్. రామిరెడ్డి

తాడిపత్రిలో 80 వేల మంది బీసీలు - బీసీ యువతకు సువర్ణావకాశం



తాడిపత్రి, అక్టోబర్ 15 సాయంకాలం సీమ వార్త: తాడిపత్రి మున్సిపాలిటీ చరిత్రలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తీపి కబురు ఎట్టకేలకు వచ్చిందని వీ.ఆర్. రామిరెడ్డి అన్నారు. గతంలో మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి చైర్మన్ పీఠం ఓసీ, ఎస్సీ, మహిళా రిజర్వేషన్లకే పరిమితమైందని, బీసీలు మెజారిటీగా ఉన్నా ఇన్నాళ్లూ బీసీ జనరల్ కు ఒక్కసారి కూడా దక్కలేదని గుర్తు చేశారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ప్రభుత్వం తాడిపత్రి చైర్మన్ పీఠాన్ని బీసీ జనరల్ కు కేటాయించడంతో ఎట్టకేలకు బీసీల కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ సామాజిక వర్గాల ఆత్మీయ సోదర, సోదరీమణులకు మనసారా శుభాకాంక్షలు తెలిపారు. తాడిపత్రిలో ఎస్సీ, ఎస్టీలు పోను బీసీలు, ముస్లిం మైనార్టీలోని బీసీ వర్గాలను కలుపుకుంటే సుమారు 80 వేల మంది బీసీలు ఉన్నారని, 36 వార్డుల్లో బీసీలకు చెందిన చేతివృత్తుల వారు, కార్మికులు, వ్యాపారస్తులే పట్టణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలుస్తున్నారని అన్నారు. వారు విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందాలంటే బీసీ సబ్ ప్లాన్ ద్వారా ప్రత్యేక నిధులు అవసరమని, అన్ని పార్టీలు బీసీ యువతకు పెద్దపీట వేయాలని కోరారు. ఉత్సాహవంతులైన, సేవా దృక్పథం గల బీసీ యువత ముందుకు వచ్చి పోటీ చేయాలని, ఓటర్లు మంచి సేవకుడిని చైర్మన్ గా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881